www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | మంగళవారం, సెప్టెంబర్22,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:200 | పేజీలు: 8 | వెల: రూ.5/-

## వైసీపీ ఆందోళన నిరసన కాదు.. అరాచకం

విజయవాడలో వైసీపీ చేపట్టిన నిరసన కార్యక్రమం ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన ఎంతమాత్రం కాదని, అది నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అరాచక చర్య మాత్రమేనని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్ధా వెంకన్న మండిపడ్డారు. పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ అధినేత జగన్ ప్రజల్లో కావాలని విషప్రచారం చేస్తున్నారని, అయితే ఆయన అబద్ధాలను నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని స్పష్టం చేశారు. ఎటువంటి పక్షపాతానికి తావులేకుండా అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని తేల్చిచెప్పారు.డ్రీఎస్సీ ఉద్యోగాలు దక్కడంతో నిరుద్యోగ యువత ఆనందంతో ఉందని వ్యాఖ్యపత్యేకించి స్పోర్ట్స్ కోటా కింద అర్హత సాధించిన క్రీడాకారులకు పారదర్శకంగా డీఎస్సీ ఉద్యోగాలు దక్కడంతో నిరుద్యోగ యువత ఎంతో ఆనందంతో ఉందని బుద్ధా వెంకన్న తెలిపారు.

## పేదలు గౌరవంగా జీవించేలా
# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్

- ఖరీదైన భూములున్న ప్రాంతాల్లోనే నిర్మాణం
- పైరవీలకు తావులేకుండా లబ్ధిదారుల ఎంపిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన



**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగ ుణంగా పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతా లకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని అందిం చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మా ణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. పేదలను నగ రానికి దూరంగా తరలించడం కాకుండా, ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైక ప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని, ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే లక్ష్యమని స్పష్టం చేవారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం రాయదుర్గంలోని మల్కం చెరువు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి సోమవారం మంత్రి పొంగులేటి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తు న్నామన్నారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసా కల్పి స్తోందన్నారు.ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# కుప్పం దేశానికే ఆదర్శం

- కుప్పంలో వివిధ పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- సూపర్ సిక్స్, సంజీవని పథకాల అమలు తీరుపై ఆరా
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని కార్యక్రమం విస్తరణకు ప్రణాళిక

## 2028 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా కుప్పం: సీఎం చంద్రబాబు

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు తన సొంత నియోజకవర్గం కుప్పం లో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీ క్ష జరిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదా రులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును అడిగి తెలుసుకు న్నారు. ఈ పర్యటనలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటున్న లబ్ధిదా రులతో ఆయన ముఖాముఖి నిర్వహి ంచారు.తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు, వాటితో కుటుంబంలో వచ్చిన ఆర్థిక మార్పుల గురించి లబ్ధిదా రులను సీఎం అడిగి తెలుసుకున్నారు.



అదేవిధంగా, కుప్పంలోని యువ పారి శ్రామికవేత్తలతో సమావేశమై వారికి ప్రభుత్వ ప్రోత్సాహంపై భరోసా ఇచ్చారు. పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న స ంజీవని సేవల లబ్ధిదారులతో మాట్లాడి, పథకం పనితీరుపై ఆరా తీశారు. త్వ రలోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

### సిలబస్ మార్పుపై టీజీపీఎస్సీ
# కీలక ప్రకటన


- పోటీ పరీక్షల సిలబస్‌పై వస్తున్న వదంతులకు టీజీపీఎస్సీ తెర
- ప్రస్తుతానికి ఎలాంటి సిలబస్ కమిటీని ఏర్పాటు చేయలేదని వెల్లడి
- పెద్ద మార్పులు ఉంటే ఏడాది ముందుగానే సమాచారం ఇస్తామని హామీ

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక స్ప ష్టతనిచ్చింది. పోటీ పరీక్షల సిలబస్‌లో మార్పులు చేస్తారంటూ గ త కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వదంతులకు కమి షన్ తెరదించింది. సిలబస్ మార్పుపై అభ్యర్థుల నెలకొన్న ఆందోళనలు, వారి నుంచి వెల్లువెత్తుతున్న వినతుల నేపథ్యంలో టీజీపీఎస్సీ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.సిలబస్ సమీక్ష కోసం ప్రస్తుతానికి ఎలాంటి కమిటీని ఏర్పాటు చేయలేదని టీజీ పీఎస్సీ కార్యదర్శి స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల సిల బస్‌లో ఏవైనా భారీ మార్పులు చేపట్టాల్సి వస్తే, ఆ విషయాన్ని కనీసం ఏడాది ముందే అభ్యర్థులకు తెలియజేస్తామని హామీ ఇ చ్చారు. తద్వారా అభ్యర్థులు మారిన సిలబస్‌కు అనుగుణంగా సిద్ధమవడానికి తగిన సమయం లభిస్తుందని పేర్కొన్నారు.

## హైటెక్ సిటీలో భూములకు రైతు భరోసా

- వ్యవసాయం జరగని గండిపేట మండలంలోనూ రైతు భరోసా పథకం అమలు
- కోకాపేట, నార్సింగి వంటి హైరైజ్ ప్రాంతాల్లోని భూములకు అందుతున్న సాయం



**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

మహానగరంలో రియల్ ఎస్టేట్ స్వర్ణధామంగా, ఆకా శహర్మ్యాలకు కేంద్రంగా మారిన కోకాపేట, నా ర్సింగి, పుప్పాలగూడ వంటి ప్రాంతాల్లో ఇప్పటికీ ప్ర భుత్వ రైతు భరోసా పథకం డబ్బులు జమ అవు తుండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒకప్పుడు పంటలతో కళకళలాడిన ఈ భూముల్లో ఇప్పుడు భా రీ భవంతులు, ఫ్లైఓవర్లు వెలిశాయి.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

- రాయదుర్గంలో రూ.750 కోట్ల విలువైన స్థలంలో కొత్త హౌసింగ్ టవర్లకు శంకుస్థాపన
- పూర్తయిన 21 వేల 2బీహెచ్‌కే ఇళ్లకు ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపికకు ఆదేశం



**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదా రులకు నేటి(సోమవారం) నుంచి అలాట్‌మెంట్ పత్రాలు జారీ చేయనున్నట్లు తెలంగాణ గృహ నిర్మా ణ బోర్డు (టీజీహెచ్‌బీ) ప్రకటించింది. లబ్ధిదారుల రి జిస్టర్డ్ మొబైల్ నంబర్లకు వాట్సప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ఈ పత్రాలను పంపనున్నారు. టీజీహెచ్‌బీ అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసు కోవచ్చని అధికారులు తెలిపారు.మరోవైపు, శేరిలిం గంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలో నూతన ఇం దిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు.

## డీఎస్సీపై దమ్ముంటే
# అసెంబ్లీకి రండి

- గురువులపై దాడులను చూస్తూ ఊరుకోబోమని సీఎం చంద్రబాబు హెచ్చరిక
- డీఎస్సీ నియామకాలపై అభ్యంతరాలుంటే కోర్టుకు వెళ్లాలని సూచన
- రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తే తోకలు కత్తిరిస్తామని వ్యాఖ్య
- గత ప్రభుత్వమిచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగానే నియామకాలు జరిగాయన్న సీఎం



**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

"డీఎస్సీ నియామకాలపై దమ్ముంటే, ఆధారాలుంటే చర్చి ంచడానికి అసెంబ్లీకి రండి.. వాస్తవాలతో మీ నోరు మూయి స్తాం. అంతేగానీ, ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులపై దా డులు చేయడమేంటి?" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ఆయన తీ వ్రంగా ఖండించారు. ఇవాళ విజయవాడలో జరిగిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు.

### తెలంగాణ రైతులకు
# అలర్ట్

- సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు ప్రత్యేక క్యాంపెయిన్లు
- గ్రామాల్లోనే నమోదు చేసుకునే అవకాశం
- ఏఈఓ లేదా మీ సేవలోనూ రిజిస్ట్రేషన్
- ఆధార్, పాస్‌బుక్, మొబైల్ అవసరం
- ఫార్మర్ ఐడీతో పథకాలు, సబ్సిడీలు

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

తెలంగాణ రైతులకు ప్రభుత్వం కీలక సూచన చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసు కోవాలని స్పష్టం చేసింది. రైతులకు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు ప్రభుత్వ పథ కాలు, సబ్సిడీలు, రాయితీలు సులభంగా అందించేందుకు ఈ విధానాన్ని తీసు కొచ్చారు. ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ప్రత్యేకమైన ఫార్మర్ ఐడీ వస్తు ంది.రైతుల నమోదు కోసం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక కా ర్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సమ యంలో అధికారులు గ్రామాల్లోకి వచ్చి రైతుల రిజిస్ట్రేషన్ చేస్తారు. అక్కడే రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అలాగే మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద లేదా మీ సేవ కేంద్రం లోనూ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది.




## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం
- ప్రస్తుతం విశాఖకు 470 కి.మీ. దూరంలో కేంద్రీకృతం

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం పశ్చిమ వా యువ్య దిశగా కదులుతూ ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీ రం వైపు దూసుకొస్తోంది. భారత వాతావరణ శాఖ (ఐఎ ండీ) సోమవారం సాయంత్రం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది.



## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

- ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్న కడియం శ్రీహరి

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాల యాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కాంగ్రె స్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి స్టేష న్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా ప్రా రంభించారు.




# పేదలు గౌరవంగా జీవించేలా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్: మంత్రి పొంగులేటి

మొదటి పేజి తరువాయి

**పైరవీలకు తావులేకుండా లబ్ధిదారుల ఎంపిక**

ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ఎంపికలను పబ్లిక్‌గా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి పొంగులేటి తెలిపారు. "ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండో విడత, మూడో విడత, నాలుగో విడత, ఐదో విడతగా కూడా ఇళ్లు నిర్మిస్తాం. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తాం" అని మంత్రి హామీ ఇచ్చారు.క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని



ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**వచ్చే బోనాలు ఇక్కడి నుంచే...**

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండని సూచించారు. "ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు.. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి" అని మంత్రి పొంగులేటి కోరారు. పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదల ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు, అమలు చేసిన పనులపై ప్రజలే నిర్ణయం తీసుకున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్.

మొదటి పేజి తరువాయి

మరోవైపు, శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో 480 ఫ్లాట్లను నిర్మించనున్నారు. మార్కెట్‌లో రూ.50 లక్షల విలువ చేసే ఫ్లాట్‌ను ఇక్కడ కేవలం రూ.6 లక్షలకే లబ్ధిదారులకు అందించనున్నారు.అదే సమయంలో, హైదరాబాద్ పరిధిలో నిర్మాణం పూర్తయిన 21 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరులోగా లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల సముదాయాలకు 5 నుంచి 7 కిలోమీటర్ల పరిధిలో నివసించే వారికే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. అక్టోబర్ చివరికల్లా నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని గడువు విధించారు."డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అనర్హులుంటే వెంటనే తొలగించాలి. కేటాయించిన ఇళ్లలో నివసించని వారికి తుది నోటీసులు ఇచ్చి, వారి కేటాయింపులు రద్దు చేయాలి. ఆ ఇళ్లను కొత్తగా అర్హులైన వారికి ఇవ్వాలి" అని సమీక్ష సమావేశంలో మంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

# హైటెక్ సిటీలో భూములకు రైతు భరోసా..

మొదటి పేజి తరువాయి

గండిపేట మండల పరిధిలోని ఈ గ్రామాల్లో వ్యవసాయ కార్యకలాపాలు దాదాపుగా నిలిచిపోయాయి. అయినప్పటికీ, ఈ ఏడాది ఆగస్టులో 512 మంది భూ యజమానుల ఖాతాల్లో రూ.30.16 లక్షల రైతు భరోసా జమ అయింది. గత ఏడాది యాసంగి సీజన్‌లో 518 మందికి రూ.24 లక్షలు అందాయి. ఈ లబ్ధిదారుల్లో పలువురు ప్రముఖులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో భూముల విలువతో పోలిస్తే ఈ సాయం చాలా స్వల్పమే అయినప్పటికీ, పథకం అమలులోని లోపాలను ఇది ఎత్తిచూపుతోంది. ఇటీవలే హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ-వేలంలో కోకాపేటలో ఎకరం భూమి రూ.115 కోట్ల నుంచి రూ.120 కోట్ల వరకు పలికిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా'గా మార్చిన ఈ పథకం కింద, భూ యజమానులకు ఎకరానికి ఏటా రూ.12,000 పెట్టుబడి సాయం అందుతుంది. అయితే, నిబంధనల ప్రకారం లేఅవుట్లు, విల్లాలు, పరిశ్రమలు లేదా ఇతర వ్యవసాయేతర అవసరాలకు వినియోగించే భూములను ఈ పథకం నుంచి మినహాయించాలి. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని కాకుండా, కేవలం భూమి రికార్డులను ఆధారం చేసుకోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. దీనికి తోడు, గండిపేట మండలంలో పూర్తిస్థాయి వ్యవసాయ అధికారి పోస్టు సుమారు ఐదేళ్లుగా ఖాళీగా ఉండటం గమనార్హం.ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదు. 2024లో ఘట్‌కేసర్ మండలంలో వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించిన తర్వాత కూడా రైతు బంధు పొందిన యజమాని నుంచి అధికారులు డబ్బును రికవరీ చేశారు. పట్టణీకరణ చెందిన మండలాల్లో సాగులో ఉన్న భూమి కంటే రైతు బంధు చెల్లింపులు ఎక్కువగా ఉన్నాయని అప్పట్లోనే అధికారులు గుర్తించారు.గండిపేట మండలంలో చెల్లిస్తున్న మొత్తం రాష్ట్రవ్యాప్త వ్యయంతో పోలిస్తే చాలా తక్కువే అయినప్పటికీ, ఇది ఒక కీలకమైన విధానపరమైన ప్రశ్నను లేవనెత్తుతోంది. రైతుల పెట్టుబడి సాయం కోసం ఉద్దేశించిన పథకం, కోట్లు విలువ చేసే వాణిజ్య, నివాస రియల్ ఎస్టేట్‌గా మారిన భూముల యజమానులకు కూడా చేరడం ఎంతవరకు సమంజసమనే చర్చ మొదలైంది.

# డీఎస్సీపై దమ్ముంటే అసెంబ్లీకి రండి..

మొదటి పేజి తరువాయి

**గురువులపై దాడులు బరితెగింపే**

**రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తే తోకలు కత్తిరిస్తామని వ్యాఖ్య**

ఉపాధ్యాయులపై దాడులు చేయడం దారుణమని, ఇది వారి బరితెగింపు చర్యలకు నిదర్శనమని చంద్రబాబు అన్నారు. "డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారు తమవి కష్టార్జితమని చెబుతున్నారు. క్రీడల్లో పతకాలు సాధించి, నిబంధనల ప్రకారమే ఉద్యోగాలు పొందారు. అలాంటి వారిని ఫేక్ అనడం, వారిపై దాడులకు దిగడం ఎంతవరకు సమంజసం? మీడియా ముసుగులో కుప్పంలో ఓ వైసీపీ అనుకూల రిపోర్టర్ ఆర్మీలో పనిచేసి వచ్చిన ఉపాధ్యాయుడిపైనే దాడికి పాల్పడ్డాడు. ఇది వారి అరాచక మనస్తత్వానికి అద్దం పడుతోంది. తమను ఫేక్ అని అవమానించడాన్ని ప్రశ్నించినందుకు రౌడీలతో దాడులు చేయిస్తారా? గురువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం" అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

**పారదర్శక నియామకాలే మా ట్రాక్ రికార్డ్**

తమ ప్రభుత్వ హయాంలో డీఎస్సీ నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "నా పాలనలో 14 సార్లు డీఎస్సీ నిర్వహించాం. ఎక్కడా అవినీతికి, లీకేజీలకు తావులేకుండా పూర్తిచేశాం. మెగా డీఎస్సీ – 2025ను అడ్డుకోవడానికి ఏకంగా 355 పిటిషన్లు వేసినా, వాటన్నింటినీ అధిగమించి చట్టబద్ధంగా నియామకాలు చేపట్టాం. ఏడాది తర్వాత ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారు" అని విమర్శించారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందిన వారికి గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన సర్టిఫికెట్ల ఆధారంగానే నియామకాలు జరిగాయని గుర్తుచేశారు.

"సర్టిఫికెట్లు ఇచ్చింది మీరు.. వాటి ఆధారంగా ఉద్యోగాలు పొందితే ఫేక్ అంటారా? కుక్క తోక వంకర అన్నట్టుగా ఉంది వీరి వ్యవహారం" అని ఎద్దేవా చేశారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఆరోపణలపై ఉపాధ్యాయులే స్వయంగా కర్నూలు కొండారెడ్డి బురుజు, విజయవాడ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, తమ ఉద్యోగాలు కష్టార్జితమని నినదించారని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం తరఫున ఇద్దరు మహిళా అధికారులు కూడా వాస్తవాలను వివరించారని, అయినా వైసీపీ నేతలు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. "ఆరోపణలు చేసేవారికి దమ్ముంటే అసెంబ్లీకి రండి. సాక్ష్యాధారాలతో సమాధానం చెప్పి, వారి అబద్ధాలు తేలుస్తాం" అని సవాల్ విసిరారు.



**రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం**

2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని, ఎన్నికల్లో ఓడిపోయినా ఆ పార్టీ నేతల హింసాత్మక ధోరణి మారలేదని చంద్రబాబు విమర్శించారు. "కుప్పంలో నన్ను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలిచ్చి రక్తాభిషేకాలు చేసే సంస్కృతి వారిది. రాజకీయ ముసుగులో ఇలాంటి రౌడీయిజాన్ని ఉపేక్షించం. వారి తోకలు కత్తిరిస్తాం. ఈ ప్రక్రియ కుప్పం నుంచే మొదలవ్వాలి" అని హెచ్చరించారు. అమరావతిని శ్మశానం అన్నవారు, నేడు అది అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వార్డు, ప్రతి పంచాయతీలో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

మొదటి పేజి తరువాయి

నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజాక్షేత్రంలో ఉంటూ రేవంత్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేలా పట్టుదలతో పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. 'కొత్త, పాత' వ్యత్యాసాలు వీడి, కేవలం పార్టీ పేరు చెప్పుకుని తిరిగే సంస్కృతికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గడిచిన 12 ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క జాతీయ సంస్థనుగానీ, రూ.1000 కోట్ల ప్రాజెక్టునుగానీ మంజూరు చేయకుండా కుల, మత రాజకీయాలతో చిచ్చు పెడుతోందని ఆరోపించారు. మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటూ, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో ఒక్క ఎకరం భూమి కూడా లేదని చూపించిన కల్వకుంట్ల కుటుంబానికి పదేళ్ల పాలన తర్వాత నేడు వందల ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. 2014కి ముందు ఉన్న ఆస్తులు, ప్రస్తుతం ఉన్న సంపదపై తెలంగాణ ప్రజలకు కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని కడియం శ్రీహరి సవాల్ విసిరారు.

# తెలంగాణ రైతులకు అలర్ట్..

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత వచ్చే ఫార్మర్ ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి. పీఎం కిసాన్, రైతు భరోసా వంటి పథకాలకు ఈ ఐడీ అవసరం అవుతుంది.

**రిజిస్ట్రేషన్‌కు ఏం కావాలి?**

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడానికి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ అవసరం.

**ఫార్మర్ ఐడీతో ఏం ఉపయోగం?**

ఫార్మర్ ఐడీ ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, సేవలు, రాయితీలు, సబ్సిడీలు పొందేందుకు ఉపయోగపడుతుంది. బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడంలోనూ ఇది సహాయపడుతుంది. ఎరువుల బుకింగ్‌కు ఉపయోగించే ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ యాప్‌లోనూ ఇది అవసరం. వరి, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలకు కనీస మద్దతు ధర పొందే ప్రక్రియలోనూ ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుంది.

**ఫార్మర్ ఐడీ ఎలా తెలుసుకోవాలి?**

ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు తమ ఫార్మర్ ఐడీని ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. ముందుగా ఫార్మర్ రిజిస్ట్రీ అధికారిక వెబ్‌సైట్‌ను తెరవాలి. ఆధార్ నంబర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే మీ ఫార్మర్ ఐడీ నంబర్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.కాబట్టి ఇప్పటికే నమోదు చేసుకోని రైతులు సెప్టెంబర్ 30లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# సిలబస్ మార్పుపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన..

మొదటి పేజి తరువాయి

సిలబస్ సమీక్ష కోసం ప్రస్తుతానికి ఎలాంటి కమిటీని ఏర్పాటు చేయలేదని టీజీపీఎస్సీ కార్యదర్శి స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల సిలబస్‌లో ఏవైనా భారీ మార్పులు చేపట్టాల్సి వస్తే, ఆ విషయాన్ని కనీసం ఏడాది ముందే అభ్యర్థులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా అభ్యర్థులు మారిన సిలబస్‌కు అనుగుణంగా సిద్ధమవడానికి తగిన సమయం లభిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా, ఏవైనా స్వల్ప మార్పులు లేదా చేర్పులు అవసరమైతే, ఆ వివరాలను సంబంధిత ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌తో పాటే వెల్లడిస్తామని వివరించారు. సిలబస్ మార్పుపై అభ్యర్థులు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు. కమిషన్ ఇచ్చిన ఈ స్పష్టతతో లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఊరట లభించినట్లయింది.

# కుప్పం దేశానికే ఆదర్శం

మొదటి పేజి తరువాయి

కుప్పంలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పనపై స్థానికులతో సీఎం చర్చించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. జల్ జీవన్ మిషన్ పనుల కోసం కొత్త రోడ్లు వేయడానికి ముందే పైప్‌లైన్లు వేయాలని, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**కుప్పం దేశానికే ఆదర్శం**

"2028 నాటికి కుప్పం నియోజకవర్గాన్ని కార్బన్ న్యూట్రల్‌గా మార్చడమే లక్ష్యం. ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలి. వ్యర్థాలను సంపదగా మార్చి, పచ్చదనాన్ని 80 శాతానికి పెంచి కుప్పాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. వ్యవసాయ వ్యయం తగ్గించి, రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు రచిస్తామని, పర్యాటకంగాను కుప్పాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. జీరో పావర్టీ కార్యక్రమంలో భాగంగా 2026 డిసెంబరు నాటికి నియోజకవర్గంలోని 8,904 'బంగారు కుటుంబాలను' ఆర్థికంగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం ఈ వాయుగుండం ఒడిశాలోని పూరీకి ఆగ్నేయంగా 310 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు తూర్పు ఆగ్నేయంగా 310 కిలోమీటర్ల దూరంలో ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లోని కళింగపట్నానికి 390 కిలోమీటర్లు, విశాఖపట్నానికి తూర్పున 470 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై కొనసాగుతోంది.రాబోయే 24 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణిస్తూ మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్న మాజీ మావోయిస్టులు



**లంకా పాపిరెడ్డి, అడ్వొకేట్ బల్ల రవీంద్రనాథ్ నేతృత్వంలో పార్టీ**
**పార్టీ నిర్మాణంలో దేవ్‌జీ, సంగ్రామ్ ల భాగస్వామ్యం లేనట్టు సమాచారం**
**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న పార్టీ**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

తెలంగాణ దశాబ్దాల సామాజిక, రాజకీయ ఆకాంక్షలకు, ఉద్యమ భావజాలానికి ప్రాతిపదికగా రాష్ట్ర రాజకీయ యవనికపై త్వరలోనే నూతన పార్టీ ఆవిర్భవించేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. దాదాపు ఐదు దశాబ్దాలుగా విప్లవోద్యమాల్లో చురుగ్గా పనిచేసి, తదనంతరం సామాన్య జీవితంలోకి అడుగుపెట్టిన మాజీ మావోయిస్టులే ప్రధాన చోదకశక్తిగా 'జన తెలంగాణ పార్టీ' రూపుదిద్దుకుంటోంది.లంకా పాపిరెడ్డి (లచ్చన్న), అడ్వొకేట్ బల్ల రవీంద్రనాథ్, గురిజాల రవీందర్‌రావులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యుదయవాదులు, పౌరహక్కుల ఉద్యమకారులు ఇందులో కీలక పాత్ర పోషించనున్నారు. అయితే, ఆపరేషన్ కగార్ అనంతర పరిణామాల్లో బయటకు వచ్చిన దేవ్‌జీ-సంగ్రామ్ లేదా సోనూ-ఆశన్న వర్గాలు ఈ పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావడం లేదని తెలుస్తోంది.పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలోకి అడుగుపెడుతున్న ఈ కొత్త పార్టీ, త్వరలో జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ... హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. భారీ ప్రాజెక్టులు, జీడీపీ గణాంకాలే అభివృద్ధి కాదని, సామాన్యులకు ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, ప్రశ్నించే స్వేచ్ఛే అసలైన అభివృద్ధి ప్రామాణికాలని తమ విధానపత్రంలో పొందుపరచనున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలమైనా ప్రజా సమస్యలు తీరలేదన్న అభిప్రాయంతో ఉన్న ఈ బృందం, త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పార్టీ నమోదు కోసం అధికారికంగా దరఖాస్తు చేయనుంది.

# కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే..

**ఎర్రవల్లిలో భూములపై కొనసాగుతున్న రెవెన్యూ సర్వే**
**సర్వే నంబర్ 325పై అధికారుల ప్రత్యేక దృష్టి**
**మొత్తం 388 ఎకరాల భూముల పరిశీలన**
**శాటిలైట్ మ్యాపింగ్‌తో భూముల హద్దుల పరిశీలన**
**ఆక్రమణలని తేలితే భూముల స్వాధీనానికి చర్యలు**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ సరిహద్దుల్లో ఉన్న భూములను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నిలిచిన సర్వే.. సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమైంది.సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మొత్తం 388 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూముల్లో ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉంది? ప్రైవేటు పట్టా భూములు ఎంతమేర ఉన్నాయి? అనే వివరాలను సేకరిస్తున్నారుఅసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక తహసీల్దార్లతో కూడిన ప్రత్యేక బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక సాంకేతికతతో పాటు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తూ భూముల హద్దులను నిర్ధారిస్తున్నారు.సర్వే నంబర్ 325 పరిధిలో భూములు ఉన్న 100 మందికి పైగా రైతులకు ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ఇతర యాజమాన్య పత్రాలతో సర్వే ప్రాంతానికి రావాలని సూచించారు.



# కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి

**కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు చేశారన్న జూపల్లి**
**వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు**
**జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు



ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు. ఎల్ నినో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి రూ.20 వేల కోట్ల నిధులు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కేవలం శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు

# ట్యాంక్‌బండ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత..

**గణేశ్ నిమజ్జనంపై ఆంక్షలతో**
**ట్యాంక్‌బండ్‌పై హైటెన్షన్**
**నిరసనకు దిగిన భాగ్యనగర్ ఉత్సవ సమితి,**
**పోలీసుల మధ్య తోపులాట**
**హైకోర్టు ఆదేశాల మేరకే ఆంక్షలని**
**అధికారుల స్పష్టీకరణ**
**సంప్రదాయాన్ని వీడేది లేదని,**
**ట్యాంక్‌బండ్‌పైనే నిమజ్జనం చేస్తామని పట్టు**
**పీఓపీ విగ్రహాల కోసం కృత్రిమ కొలనులు ఏర్పాటు చేస్తున్న జీహెచ్ఎంసీ**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనం అంశం మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హుస్సేన్‌సాగర్‌లో ట్యాంక్ బండ్ వైపు విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదంటూ అధికారులు ఏర్పాటు చేసిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనకు దిగింది. ఈ క్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెళితే.. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉత్సవ సమితి ప్రతినిధులు అక్కడ బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



చేస్తూ జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కొన్ని బారికేడ్లను తొలగించేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ తోపులాటలో కొందరు పోలీసులు కిందపడిపోయినట్లు సమాచారం. అప్రమత్తమైన ఉన్నతాధికారులు అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే పర్యావరణ పరిరక్షణ కోసం హుస్సేన్‌సాగర్‌లో, ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల నిమజ్జనాన్ని నియంత్రిస్తున్నట్లు జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ట్యాంక్‌బండ్‌పై నుంచి విగ్రహాలను నేరుగా సాగర్‌లో వేయకుండా 10 అడుగుల రైలింగ్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నిమజ్జనం నిషిద్ధమంటూ ఫ్లెక్సీలను కూడా పెట్టారు.అయితే, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో మట్టి, పర్యావరణ హిత విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను సిద్ధం చేస్తున్నారు. పీఓపీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా కృత్రిమ కొలనులను (బేబీ పాండ్స్) ఏర్పాటు చేస్తున్నారు. అయినప్పటికీ ఈ ఏర్పాట్లను భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్యాంక్‌బండ్ అనేది సంప్రదాయ నిమజ్జన ప్రాంతమని, అక్కడే కార్యక్రమానికి అనుమతించాలని డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోతే తామే సొంతంగా క్రేన్లు తెచ్చి నిమజ్జనాలు చేస్తామని ఆదివారమే హెచ్చరించింది.మొత్తంమీద ఒకవైపు కోర్టు ఆదేశాలు, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు, మరోవైపు సంప్రదాయం పేరుతో ఉత్సవ సమితి పట్టుదల మధ్య హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం అంశం మరోసారి వివాదాస్పదంగా మారింది. ఈ ప్రతిష్ఠంభన ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని నగరవాసుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# దానం నాగేందర్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

**పార్టీ ఫిరాయింపుల కేసులో దానంను అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు**
**హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన దానం**
**దానం పిటిషన్ ను బుధవారం విచారించనున్న సుప్రీంకోర్టు**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పదవి నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన సంచలన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు



సమ్మతించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట దానం నాగేందర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ అంశాన్ని ప్రస్తావించగా, ఈ పిటిషన్‌ను బుధవారం (సెప్టెంబర్ 23) విచారించనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. హైకోర్టు తీర్పు వల్ల ఖైరతాబాద్ స్థానం ఖాళీగా మారి ఉపఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున, హైకోర్టు ఉత్తర్వులపై వెంటనే స్టే విధించాలని దానం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించనున్నారు.గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరపున పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన పాత ఆదేశాలను పక్కనపెట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించడంతో ఈ వివాదం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం మెట్లు ఎక్కింది.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి భారీ ప్రణాళిక.. రూ. 140 కోట్లు మంజూరు


**ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**లింక్ రోడ్లు, కల్వర్టుల కోసం నిధులు కేటాయింపు**

**హైస్పీడ్ కనెక్టివిటీ, రద్దీ తగ్గించడమే ప్రధాన లక్ష్యం**

**ప్రధాన జాతీయ రహదారులను అనుసంధానిస్తూ పనుల రూపకల్పన**

**ఏడాదిన్నరలోగా ప్రాజెక్టులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

హైదరాబాద్ శివారు ప్రాంతమైన రంగారెడ్డి జిల్లాలో రూపుదిద్దుకుంటున్న 'ఫ్యూచర్ సిటీ' అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా, ఫ్యూచర్ సిటీ పరిధిలో అంతర్గత ట్రాఫిక్ రద్దీని తగ్గించి, హైస్పీడ్ కనెక్టివిటీని పెంచడమే లక్ష్యంగా లింక్ రోడ్ల నిర్మాణం, కల్వర్టుల విస్తరణ కోసం ప్రభుత్వం ఇటీవల రూ.140 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ పనులను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పనులను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతోంది.ప్రధానంగా బెంగళూరు జాతీయ రహదారి-844, శ్రీశైలం జాతీయ రహదారి-765 నుంచి నాగార్జునసాగర్ రహదారి వరకు అనుసంధానాన్ని మెరుగుపరచడమే ఈ ప్రాజెక్టుల ముఖ్య ఉద్దేశం. మంజూరైన నిధులతో కీలక పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా, మీర్‌ఖాన్‌పేట జంక్షన్ నుంచి మేడపల్లి, మల్కీజ్‌గూడ, నందివనపర్తి మీదుగా యాచారం జంక్షన్ వద్ద నాగార్జున సాగర్ రహదారిని కలిపే రోడ్డుకు రూ.18 కోట్లు కేటాయించారు. అలాగే, మేడిపల్లి నుంచి నానక్‌నగర్, పిల్లిపల్లి మీదుగా తాడిపర్తి వరకు, కుర్మిద్ద నుంచి మీర్‌ఖాన్‌పేట జంక్షన్ వరకు రూ.35 కోట్ల చొప్పున నిధులతో రోడ్లను నిర్మించనున్నారు. శ్రీశైలం జాతీయ రహదారి నుంచి రాచలూరు-తిమ్మాపూర్ జంక్షన్ వరకు రూ.20 కోట్లతో, రాచలూరు జంక్షన్ నుంచి కొనల్‌గూడ జంక్షన్ వరకు రూ.22 కోట్లతో, కొనల్‌గూడ నుంచి యాచారం జంక్షన్ వరకు రూ.30 కోట్లతో లింక్ రోడ్లను అభివృద్ధి చేయబోతున్నారు. ఈ లింక్ రోడ్ల నుంచి మేజర్ గ్రామ పంచాయతీలకు అనుసంధానంగా రోడ్ల నిర్మాణం కోసం మరో రూ.7 కోట్లు వెచ్చించనున్నారు.ఈ పనులన్నీ ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని ఎఫ్‌సీడీఏ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇప్పటికే పలు గ్రామాల పరిధిలో లింక్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఇదిలా ఉండగా, ఫ్యూచర్ సిటీ మీదుగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ఎగ్జిట్-13 నుంచి అమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి వరకు 41.5 కిలోమీటర్ల పొడవున, 100 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసల రతన్‌టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం ఇప్పటికే జరుగుతోంది.ఈ లింక్ రోడ్ల నిర్మాణంతో పాటు, ఫ్యూచర్ సిటీలోని పారిశ్రామిక, ఐటీ, నివాస ప్రాంతాల్లో సిగ్నల్స్ రహిత జంక్షన్లను ఏర్పాటు చేసి, వాటిని జాతీయ, రాష్ట్ర రహదారులతో అనుసంధానించాలని ప్రభుత్వం భావిస్తోంది. మీర్‌ఖాన్‌పేట్, యాచారం, తిమ్మాపూర్, రాచలూరు, కొనల్‌గూడ వంటి ప్రాంతాల్లో మేజర్ జంక్షన్లను ఏర్పాటు చేయడం ద్వారా దక్షిణ హైదరాబాద్ కారిడార్‌లో రవాణా వ్యవస్థ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంతంలో ప్రయాణం వేగవంతం కావడమే కాకుండా, భవిష్యత్తులో పెరిగే ట్రాఫిక్‌ను తట్టుకునేలా పటిష్ఠమైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయి.

# ఎండాకాలం బూచి చూపి రైతులకు నీళ్లివ్వరా?



**జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే నీటిని విడుదల చేయాలన్న డీకే అరుణ**

**జలాశయంలో ప్రస్తుతం సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడి**

**రైతులు చేపట్టిన ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టీకరణ**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

పాలమూరు జిల్లాలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి నీటి కోసం రైతాంగం అల్లాడుతుంటే, రాబోయే ఎండాకాలాన్ని బూచిగా చూపి కాలువలకు నీటిని నిలిపివేయడం ఏమాత్రం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాల జలాశయంలో ప్రస్తుతం సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందని స్పష్టం చేశారు.ఒకవేళ వేసవిలో తాగునీటి ఎద్దడి వచ్చినా, ఎగువన కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి అక్కడి నుంచి నీటిని తెప్పించుకునేందుకు చొరవ చూపవచ్చని డీకే అరుణ సూచించారు. జూరాల డ్యాం రోడ్డు, కలెక్టరేట్ ఎదుట రైతులు చేపట్టిన ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని, రైతుల పోరాటానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నీటి కొరత తీవ్రతను వివరిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించారు. సాగు చేసిన పంటలు చేతికందేలా కాలువలకు నీరు విడుదల చేయాలని కోరడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని రైతులు కూడా పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆ వందల ఎకరాల్లో మా వాటా ఎక్కడుందో కేటీఆర్ చెప్పాలి: రమ్యారావు

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందన్న రమ్యారావు**

**కేటీఆర్ కు సంతోశ్ రావు బినామీ అని ఆరోపణ**

**చెప్పులు కూడా లేని సంతోశ్ రావుకు వందల ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్న**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన ప్రజా పాలన అందిస్తుంటే, ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు 22ఏ పేరిట రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకురాలు, కేసీఆర్ సొంత అన్న కూతురు రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా ఆస్తులు దోచుకుందని ధ్వజమెత్తారు. గతంలోనే తమకు వందల ఎకరాల భూములు ఉన్నాయని ప్రకటనలు చేస్తున్న కేటీఆర్.. అందులో మా వాటా ఎక్కడుందో చెప్పాలని రమ్యారావు డిమాండ్ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోశ్ రావు కేటీఆర్‌కు బినామీ కాబట్టే ఆయన ఆస్తులపై ప్రశ్నించకుండా మౌనంగా ఉంటున్నారా? అని ప్రశ్నించారుగతంలో చెప్పులు వేసుకునే పరిస్థితి కూడా లేని సంతోశ్ రావుకు బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లో భవనం, కొండాపూర్, మార్కుక్ ప్రాంతాల్లో వందల ఎకరాల భూములు, నానక్‌రామ్‌గూడలో ఆయన భార్య రోహిణి పేరిట భారీ కమర్షియల్ భవనాలు ఎలా వచ్చాయని నిలదీశారు. ప్రాజెక్టుల ముంపు పేరుతో కుదురుపాక గ్రామానికి సంబంధం లేని సంతోశ్ కుటుంబ సభ్యులు అక్రమంగా 8 ఇళ్ల ప్లాట్లను



పొందారని, అయితే 2018 రాజ్యసభ అఫిడవిట్‌లో కేవలం ఒక్క ప్లాట్‌ను మాత్రమే చూపి సమాచారాన్ని దాచారని ఆరోపించారు. కేసీఆర్ దగ్గర ఉంటూ అడ్డగోలుగా సంపాదించిన సంతోశ్ రావును వెనకేసుకొస్తూ... కవితను, ఇంటి నుంచి బయటకు పంపిన వైనంపై కేటీఆర్ సమాధానం చెప్పాలని రమ్యారావు సవాల్ విసిరారు.

## తాగునీటిని వృథా చేస్తే రూ.20,000 ఫైన్.. హైదరాబాద్‌లో కఠిన నిబంధనలు



**హైదరాబాద్‌లో నీటి వృథాపై జలమండలి కఠిన చర్యలు**

**జూబ్లీహిల్స్‌లో ఐదుగురు వినియోగదారులకు జరిమానా**

**రూ.1,000 నుంచి రూ.20,000 వరకు ఫైన్లు, కనెక్షన్ కట్**

**హెచ్చరిక**

**లీకేజీలపై 24 గంటల్లో స్పందించాలని సిబ్బందికి ఆదేశాలు**

**జలాశయాల్లో నీటి కొరతతోనే కఠిన నిబంధనల అమలు**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

నగరంలో తాగునీటి వృథాను అరికట్టేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎవీఔూదీ) కఠిన చర్యలకు ఉపక్రమించింది. సోమవారం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన అధికారులు, తాగునీటిని వాహనాలు కడగడానికి, ఫ్లోర్‌లు శుభ్రం చేయడానికి వాడుతున్న ఐదుగురు వినియోగదారులకు జరిమానాలు విధించారు. ట్యాంకులు నిండి పొంగిపోతున్నా, నల్లాలు వదిలేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రారంభంలో అవగాహన కార్యక్రమాలు, హెచ్చరికలతో సరిపెట్టిన జలమండలి, మార్పు రాకపోవడంతో జరిమానాలను భారీగా పెంచింది. నిబంధనల ఉల్లంఘన తీవ్రతను బట్టి రూ.1,000 నుంచి రూ.5,000, రూ.10,000, గరిష్ఠంగా రూ.20,000 వరకు జరిమానాలు విధిస్తున్నారు. పదేపదే నీటిని వృథా చేసేవారి నల్లా కనెక్షన్లను శాశ్వతంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం జూబ్లీహిల్స్‌లోని రోడ్ నెం. 23లో ఫ్లోర్ క్లీనింగ్‌కు తాగునీరు వాడుతున్న పూర్ణిమ అనే వినియోగదారురాలికి రూ.20,000 జరిమానా విధించడం గమనార్హం.ఈ తనిఖీలను నగరం అంతటా విస్తరిస్తున్నారు. సోమవారం సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఎస్కే నగర్‌లో అక్రమంగా మోటార్ వాడుతున్నందుకు ఒకరికి రూ.5,000, అల్కాపురి యాదవ్ నగర్‌లో తాగునీటితో ఫ్లోర్ కడుగుతున్నందుకు మరొకరికి రూ.1,000 ఫైన్ వేశారు.నగరంలో పెరుగుతున్న నీటి డిమాండ్, ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, మంజీరా-సింగూరు జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం వల్లే ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. "ఈరోజు మనం వృథా చేసే ప్రతీ నీటి చుక్క, రేపు మరొకరి దాహార్తిని తీర్చగలదు" అని బోర్డు పేర్కొంది.అదే సమయంలో తమ సిబ్బందికి కూడా జలమండలి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని 15,000 కిలోమీటర్ల పైప్‌లైన్లలో ఎక్కడైనా లీకేజీ ఫిర్యాదు వస్తే 24 గంటల్లోగా శాశ్వత పరిష్కారం చూపాలని, తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకునే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. నీటి దుర్వినియోగంపై ప్రజలు 99499 30003 అనే వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని బోర్డు సూచించింది. నీటి సంరక్షణ అనేది వినియోగదారులు, జలమండలి ఉమ్మడి బాధ్యత అని పేర్కొంది.

## బేగంపేటలో భారీ చోరీ.. 81 తులాల బంగారం, నగదు అపహరణ


**81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు అపహరణ**

**ఇంట్లో పనిచేసే సిబ్బందిపైనే అనుమానం**

**ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు**

**హదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

హైదరాబాద్‌లోని బేగంపేటలో భారీ చోరీ చోటుచేసుకుంది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమానగర్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ నాయుడు అనే వ్యక్తి ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురయ్యాయి. ఇంట్లో భద్రపరిచిన 81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు కనిపించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే, శ్రీనాథ్ నాయుడు కుటుంబ సభ్యులు తమ ఇంట్లోని అల్మారాలో దాచిన నగదు, నగలు మాయమైనట్లు ఆలస్యంగా గుర్తించారు. వెంటనే పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తమ ఇంట్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీసులకు అందజేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీనాథ్ నాయుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ చోరీకి పాల్పడింది వారేనా లేక ఇతర వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.



# టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం.. మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్

**స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం**
**దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరిక**
**దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ**
**రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ**
**ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు**





**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ ముఠాలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. క్రీడాకారులుగా దేశానికి పేరు తీసుకొచ్చిన వారికి అన్యాయం చేయడం సరికాదని అన్నారు. దైవంలా భావించే టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని లోకేశ్ విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చూపించి టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని వైసీపీ అవమానిస్తోందని ఆరోపించారు.తమకు న్యాయం చేయాలంటూ స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు విజయవాడ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని లోకేశ్ తెలిపారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు టీచర్లపై దాడికి దిగారని ఆరోపించారు.రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని లోకేశ్ ఆరోపించారు. గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అన్నారు.టీచర్లపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలని సూచించారు.

# ఏపీలో జూడాలకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం

**ఏపీలో జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్ల స్టైఫండ్ పెంపు**
**ఎంబీబీఎస్, బీడీఎస్ ఇంటర్న్‌లకు 10 శాతం పెరుగుదల**
**పీజీ విద్యార్థులకు 5%, సూపర్ స్పెషాలిటీ వారికి 3.5% పెంపు**

**ప్రభుత్వంపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు ఆర్థిక భారం**
**2026 జనవరి 1 నుంచే పెంపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడి**

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి స్టైఫండ్‌ను పెంచుతూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన స్టైఫండ్ 2026 జనవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు భారం పడనుంది.వివరాల్లోకి వెళితే, తమ పనిభారానికి తగినట్లుగా స్టైఫండ్ పెంచాలని జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (జూడా) కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని స్టైఫండ్ పెంపునకు ఆమోదం తెలిపింది.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎంబీబీఎస్, బీడీఎస్ హౌస్ సర్జన్లకు 10 శాతం స్టైఫండ్ పెంచారు. దీంతో వారి నెలవారీ స్టైఫండ్ రూ.28,497కి చేరింది. అదేవిధంగా, పీజీ డిగ్రీ, డిప్లొమా కోర్సులు చేస్తున్న వైద్య విద్యార్థులకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీ కోర్సులు అభ్యసిస్తున్న వారికి 3.5 శాతం చొప్పున స్టైఫండ్‌ను పెంచారు. ఈ పెంపు నిర్ణయం ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ మెడిసిన్, సూపర్ స్పెషాలిటీ, ఎండీఎస్, డీఎన్‌బీ విద్యార్థులందరికీ వర్తిస్తుంది. జూనియర్ డాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వైద్య విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్

**పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన**
**ఫకృద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం**
**పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ**
**గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక**
**రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి**

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**



ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫకృద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు.గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

**రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (ప్రవీఖ్) నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాయలసీమలో అద్భుతం.. గణపయ్య కోసం కదిలొచ్చిన గంగమ్మ!



**వినాయక నిమజ్జనానికి నీళ్లు లేని రాయలసీమలో భారీ వర్షాలు**
**ఎండిన చెరువుల్లో వదిలిన విగ్రహాలు నీటిలో మునక**
**గణపయ్యను గంగమ్మే ఒడిలోకి చేర్చుకుందంటున్న నెటిజన్లు**
**అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**
**ఖరీఫ్‌లో ఇదే అతిపెద్ద వర్షం.. రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం**

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

రాయలసీమలో ప్రకృతి ఓ అద్భుతాన్ని ఆవిష్కరించింది. మొన్నటిదాకా ఎల్‌నినో ప్రభావంతో వర్షాల్లేక అల్లాడిపోయిన సీమ జిల్లాలను గత రెండు రోజులుగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వినాయక నిమజ్జనానికి నీళ్లు లేక ప్రజలు ఎండిపోయిన చెరువుల్లో వదిలివెళ్లిన గణనాథులను.. ఇప్పుడు అవే చెరువుల్లోకి వచ్చి చేరిన నీరు ముంచెత్తుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ గణనాథుడి కష్టాలు చూసి గంగమ్మే కదిలివచ్చిందంటూ నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల రాయలసీమలోని అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయాయి. వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన విగ్రహాలను నిమజ్జనం చేయడానికి నీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చాలా చోట్ల చేసేదేమీ లేక ఎండిపోయిన చెరువు గర్భంలోనే విగ్రహాలను వదిలేసి వెళ్లారు. ఈ దృశ్యాలు చూసి చాలామంది ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, నాలుగైదు రోజులుగా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో మొన్నటిదాకా బీడువారిన చెరువులు, కుంటలు, వాగులు, వంకలు జలకళను సంతరించుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది.ఎండిన చెరువుల్లో వదిలేసిన వినాయక విగ్రహాలు.. ఇప్పుడు వర్షపు నీటిలో నెమ్మదిగా మునుగుతున్న వీడియోలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. "గణనాథుడిని సాగనంపేందుకు నీళ్లు లేవని బాధపడ్డాం.. కానీ ఆయన్ను తన ఒడిలోకి చేర్చుకునేందుకు గంగమ్మే స్వయంగా తరలివచ్చింది" అంటూ ప్రజలు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ వర్షాలు ఖరీఫ్ సీజన్‌లో పండ్ల తోటల రైతులకు గొప్ప ఊరటనిచ్చాయని, ఇదే ఈ సీజన్‌లో అతిపెద్ద వర్షమని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరో మూడు నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తానికి కరువుతో అల్లాడిన సీమలో ఈ వర్షాలు కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి.

# తిరుమల భక్తులకు అలర్ట్.. ఎస్-ఎస్‌డీ టోకెన్ల రద్దు పాడిగింపు



**సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలో పెరిగిన రద్దీ**
**ఎస్ఎస్‌డీ టోకెన్ల రద్దును ఈ నెల 24వ తేదీ వరకు పాడిగించిన టీటీడీ**
**నిన్న స్వామి వారిని దర్శించుకున్న 72,019 మంది భక్తులు**

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలకు వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. కొండపై రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ పెరుగుతుండటంతో వారి సౌకర్యార్థం, నియంత్రణ కోసం ఉచిత సర్వదర్శనం టైమ్ స్లాట్ (ఎస్ఎస్‌డీ) టోకెన్ల నిలిపివేతను మరో నాలుగు రోజుల పాటు పొడిగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. మొదట సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు మాత్రమే ఈ టోకెన్ల జారీని రద్దు చేయగా, రద్దీ ఒత్తిడి తగ్గకపోవడంతో సెప్టెంబర్ 24వ తేదీ వరకు రద్దు ప్రక్రియను పొడిగిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. తిరిగి సెప్టెంబర్ 25 నాటి దర్శనానికి సంబంధించిన ఎస్-ఎస్‌డీ టోకెన్లను సెప్టెంబర్ 24న తిరుపతిలోని కౌంటర్లలో పంపిణీ చేయనున్నారు.మరోవైపు, బ్రహ్మోత్సవాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ ఉదయం శ్రీమలయప్పస్వామి సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. నిన్న ఒక్కరోజే 72,019 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 25,431 మంది తలనీలాలు సమర్పించారు. స్వామివారి హుండీ ఆదాయం రూ.3.5 కోట్లు వచ్చినట్లు టీటీడీ వెల్లడించింది.

# లండన్ కాదు.. కోయంబత్తూరు, మధురైకి వెళ్లండి





**తమిళనాడు సీఎం విజయ్ లండన్ పర్యటనపై అన్నామలై విమర్శలు**
**బ్రిటన్‌ను చచ్చిపోయిన ఆర్థిక వ్యవస్థగా అభివర్ణించిన అన్నామలై**
**విదేశాల బదులు రాష్ట్రంలోని పారిశ్రామిక నగరాల్లో పర్యటించాలని సూచన**
**భారత్ కంటే యూకే ఆర్థిక వ్యవస్థ బలమైనదని వ్యాఖ్య**

**స్థానిక వ్యాపారులకు పన్ను మినహాయింపులు ఇవ్వాలని ప్రభుత్వానికి హితవు**

**న్యూఢిల్లీ,సామాన్యుడి అస్త్రం**

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ఇటీవల లండన్‌లో పర్యటించడంపై రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై తీవ్ర విమర్శలు చేశారు. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)ను 'చచ్చిపోయిన ఆర్థిక వ్యవస్థ'గా అభివర్ణించిన ఆయన, విదేశాల నుంచి కాకుండా రాష్ట్రం నుంచే పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.మధురైలో మీడియాతో మాట్లాడిన అన్నామలై.. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు 4.1 ట్రిలియన్ డాలర్లు కాగా, యూకే ఆర్థిక వ్యవస్థ కేవలం 3.4 ట్రిలియన్ డాలర్లు మాత్రమేనని గుర్తుచేశారు. కేవలం 1 శాతం వృద్ధి రేటుతో నెమ్మదిగా సాగుతున్న దేశానికి పెద్ద ప్రతినిధి బృందంతో వెళ్లడం వల్ల ప్రయోజనం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ అక్కడి నుంచి పెట్టుబడులు వచ్చినా, అవి ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న భారతీయ కంపెనీల అనుబంధ సంస్థల నుంచే వస్తాయని, కొత్తగా విదేశీ మూలధనం రాదని అభిప్రాయపడ్డారు.విదేశీ పర్యటనలకు బదులుగా, ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పారిశ్రామిక కేంద్రాలైన కోయంబత్తూరు, మధురై, తూత్తుకుడి వంటి ప్రాంతాల్లో పర్యటించాలని అన్నామలై సలహా ఇచ్చారు. స్థానిక వ్యాపారవేత్తలతో సమావేశమై, వారి వ్యాపార విస్తరణకు పన్ను మినహాయింపులు వంటి ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అలాగే, దేశంలోని ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి ప్రధాన నగరాల నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.సీఎం విజయ్ ఆరు రోజుల యూకే పర్యటన ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 10,000కు పైగా ఉద్యోగాలు లభించాయని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అన్నామలై ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి పనిచేయడానికి కొంత సమయం ఇవ్వాలని చెబుతూనే, స్థానిక పరిశ్రమల అభివృద్ధిపై ఎక్కువ దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు.

# యూరప్‌లో 'వికసిత్ భారత్ రన్'..

**యూరప్‌లోని భారత రాయబార కార్యాలయాల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ రన్**
**సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం ఈ కార్యక్రమాల నిర్వహణ**
**ఫ్రాంక్‌ఫర్ట్, జ్యూరిచ్, గ్లాస్గో నగరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ప్రవాసులు**

**న్యూఢిల్లీ,సామాన్యుడి అస్త్రం**




2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'వికసిత్ భారత్' స్ఫూర్తి విదేశీ గడ్డపై సైతం ప్రతిధ్వనిస్తోంది. సేవా పక్షోత్సవాల (సెప్టెంబర్ 17 – అక్టోబర్ 2) నేపథ్యంలో, ఐరోపాలోని పలు భారత రాయబార కార్యాలయాలు ఆదివారం 'వికసిత్ భారత్ రన్ 2026'ను ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమాల్లో ప్రవాస భారతీయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఉత్సాహాన్ని చాటారు.జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఉన్న భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం, జర్మన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో ఈ రన్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా కాన్సుల్ జనరల్ శుచితా కిషోర్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రవాస భారతీయులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ఆరంభంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, దేశాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రవాసులు ప్రతిజ్ఞ చేశారు.స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో భారత రాయబార కార్యాలయం, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సమన్వయంతో ఈ రన్‌ను నిర్వహించింది. వందేమాతరం గీతాలాపనతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. అటు స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో 'దేశ సేవ కోసం కమ్యూనిటీ రన్' పేరిట రౌకెన్ గ్లెన్ పార్క్‌లో భారత కాన్సులేట్ కార్యాలయం ఈ పరుగును ఏర్పాటు చేసింది.ఆరోగ్యం, శారీరక దృఢత్వంతో పాటు ప్రవాసులలో ఐక్యతను, దేశ నిర్మాణ స్ఫూర్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు వెల్లడించారు.

# విద్యార్థుల నిరసనలకు కేంద్రబిందువుగా ఐఐటీ-బాంబే ప్రొఫెసర్..

**ఐఐటీ-బాంబే విద్యార్థి సాహిల్ ఆత్మహత్య**
**పరీక్షలో చీటింగ్ చేస్తూ పట్టుబడటంతో ఘటన**
**ప్రొఫెసర్ సూర్యనారాయణ దూళ్లపై కుల వివక్ష, ఆత్మహత్య ప్రేరేపణ కేసు**
**ప్రొఫెసర్‌ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థుల ఆందోళన**
**స్వతంత్ర విచారణకు అంగీకరించిన ఐఐటీ డైరెక్టర్**

**న్యూఢిల్లీ,సామాన్యుడి అస్త్రం**

దేశ అత్యున్నత విద్యాసంస్థల్లో ఒకటైన ఐఐటీ-బాంబే క్యాంపస్ ఇప్పుడు నిరసనలతో అట్టుడుకుతోంది. ఒక విద్యార్థి ఆత్మహత్య, దాని చుట్టూ అల్లుకున్న కుల వివక్ష ఆరోపణలు, ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలిచిన ఒక ప్రొఫెసర్.. ఇప్పుడీ పరిణామాలన్నీ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. విద్యార్థుల ఆందోళనలకు కారణమైన, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసును ఎదుర్కొంటున్న ఆ ప్రొఫెసర్ సూర్యనారాయణ దూళ్ల ఎవరు? ఆయన నేపథ్యం ఏమిటి? అసలు ఆ రోజు ఏం జరిగింది?సూర్యనారాయణ దూళ్ల.. ఐఐటీ-బాంబేలోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్. విద్యుత్ వ్యవస్థల నియంత్రణ, పునరుత్పాదక ఇంధన వనరుల ఏకీకరణ వంటి అంశాల్లో నిపుణుడిగా ఆయనకు పేరుంది. అయితే, సెప్టెంబర్ 18న జరిగిన ఒక సంఘటన ఆయన వృత్తి జీవితాన్ని పెను వివాదంలోకి నెట్టింది.ఆ రోజు జరిగిన మిడ్-సెమిస్టర్ పరీక్షకు ప్రొఫెసర్ దూళ్ల ఇన్విజిలేటర్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో, రెండో సంవత్సరం చదువుతున్న సాహిల్ వకోడ్ (20) అనే విద్యార్థి తన మొబైల్ ఫోన్‌లో చాట్‌జీపీటీ సాయంతో సమాధానాలు రాస్తూ పట్టుబడ్డాడు. నిబంధనల ప్రకారం ప్రొఫెసర్ దూళ్ల ఈ విషయాన్ని అకడమిక్ డిసిప్లినరీ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత కొన్ని గంటలకే, సాహిల్ తన హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం క్యాంపస్‌ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

**ఘటనకు కుల వివక్ష కోణం**

పరీక్షలో కాపీ కొడుతూ పట్టుబడటమే ఆత్మహత్యకు కారణమని ప్రాథమికంగా భావించినప్పటికీ, ఈ ఘటన అనూహ్య మలుపు తిరిగింది. సాహిల్ తండ్రి రవీంద్ర వకోడ్ ఇచ్చిన ఫిర్యాదుతో అసలు వివాదం మొదలైంది. తన కుమారుడు షెడ్యూల్డ్ కులానికి (ఎస్సీ) చెందినవాడని, గత మూడు నెలలుగా ప్రొఫెసర్ దూళ్ల అతడిని కులం పేరుతో తీవ్రంగా వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.''నువ్వు దిగువ కులం వాడివి, చదువుకోవడానికి అనర్హుడివి. నిన్ను ఏ కేసులోనైనా ఇరికించగలను'' అంటూ ప్రొఫెసర్ దూళ్ల తన కొడుకును మానసికంగా హింసించారని, ఈ వేధింపులు భరించలేకే సాహిల్ ప్రాణం తీసుకున్నాడని తండ్రి తన ఫిర్యాదులో కన్నీటిపర్యంతమయ్యారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ప్రొఫెసర్ దూళ్లపై ఆత్మహత్యకు ప్రేరేపణ (సెక్షన్ 306, ఇప్పుడు దీనిని 108), ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నివారణ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా విచారణను క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు.




**భగ్గుమన్న విద్యార్థులు**

ఈ ఘటనతో ఐఐటీ-బాంబేలో విద్యార్థులు భగ్గుమన్నారు. ప్రొఫెసర్ దూళ్లను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఈ ఘటనపై ఒక స్వతంత్ర కమిటీతో పారదర్శక విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. మూడు రోజుల పాటు క్యాంపస్ మొత్తం ఆందోళనలతో దద్దరిల్లింది. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో, కుల వివక్షను అరికట్టడంలో యాజమాన్యం విఫలమైందని విద్యార్థి సంఘాలు తీవ్రంగా విమర్శించాయి.మరోవైపు, ప్రొఫెసర్ దూళ్లకు మద్దతుగా ఫ్యాకల్టీ ఫోరం ముందుకొచ్చింది. ఆయన కేవలం తన విధిని నిర్వర్తించారని, ఆయనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంది. ఐఐటీ యాజమాన్యం కూడా తమకు గతంలో విద్యార్థి నుంచి ఎలాంటి కుల వివక్ష ఫిర్యాదు అందలేదని ప్రకటించింది.చివరకు, విద్యార్థుల ఆందోళనల తీవ్రతకు తలొగ్గిన ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ షిరీష్ కేదారే, వారు ప్రతిపాదించిన 18 డిమాండ్ల చార్టర్‌పై సంతకం చేశారు. దీంతో తాత్కాలికంగా ఆందోళనలు సద్దుమణిగాయి.

# సిమ్ కార్డు విషయంలో కీలక హెచ్చరిక..



**అనుమతి లేకుండా గుర్తింపు పత్రాలను ఉపయోగించి సిమ్ తీసుకుంటే కఠిన శిక్ష**
**ఐఎంఈఐలో మార్పులు చేయడం కూడా తీవ్ర నేరమేన్న డీఓటీ**
**ఛత్తీస్‌గఢ్‌లో 25 సిమ్‌ల అక్రమ యాక్టివేషన్**
**పీఓఎస్ ఏజెంట్‌ను శాశ్వతంగా బ్లాక్ చేసిన అధికారులు**

**న్యూఢిల్లీ,సామాన్యుడి అస్త్రం**

సిమ్ కార్డుల దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ఇతరుల గుర్తింపు పత్రాలను వారి అనుమతి లేకుండా ఉపయోగించి సిమ్ తీసుకోవడం, టెలికాం గుర్తింపులను దుర్వినియోగం చేయడం, ఐఎంఈఐ నంబర్లలో అక్రమంగా మార్పులు చేయడం తీవ్ర నేరాలుగా పరిగణిస్తామని టెలికమ్యూనికేషన్స్ శాఖ (డీఓటీ) తెలిపింది. ఇలాంటి నేరాలకు మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేసింది.ఛత్తీస్‌గఢ్‌లో వెలుగుచూసిన ఓ మోసం నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసింది. అక్కడ ఓ పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) ఏజెంట్.. ప్రజలకు తెలియకుండా వారి గుర్తింపు పత్రాలతో 25 సిమ్ కార్డులను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు.విషయం బయటపడిన వెంటనే టెలికమ్యూనికేషన్స్ శాఖ, మొబైల్ సేవల సంస్థలతో కలిసి చర్యలు చేపట్టింది. సంబంధిత పీఓఎస్ ఏజెంట్‌ను బ్లాక్ చేసింది. ఇకపై అతడి దుకాణం నుంచి కొత్త మొబైల్ కనెక్షన్లు జారీ చేయకుండా శాశ్వతంగా నిషేధించింది.ఆ 25 మొబైల్ నంబర్లను డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ (డీఐపీ) ద్వారా పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న కనెక్షన్లకు మళ్లీ ధ్రువీకరణ చేపట్టారు. సరైన ధ్రువీకరణ ఇవ్వని సిమ్‌లను డీయాక్టివేట్ చేశారు.సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల్లో టెలికాం వనరుల దుర్వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో డీఓటీ ఈ హెచ్చరిక చేసింది. ప్రజల గుర్తింపు పత్రాలను వారి అనుమతి లేకుండా ఉపయోగించి సిమ్ తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది.

# 31 సినిమాలకు సెన్సార్ మినహాయింపు కట్.. కేంద్రంపై శశిథరూర్ ఫైర్



**కేరళ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 31 చిత్రాలకు సెన్సార్ మినహాయింపు నిరాకరణ**
**ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి అని కేంద్రంపై శశిథరూర్ విమర్శ**
**నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరిన కేరళ చలనచిత్ర అకాడమీ**
**రాజకీయ, సామాజిక అంశాలపై ఉన్న చిత్రాలను తిరస్కరించినట్లు ఆరోపణలు**

**న్యూఢిల్లీ,సామాన్యుడి అస్త్రం**

కేరళలో నిర్వహించనున్న 18వ అంతర్జాతీయ డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ (ఐడీఎస్ఎఫ్ఎఫ్‌కే)లో ప్రదర్శించాల్సిన 31 చిత్రాలకు సెన్సార్ మినహాయింపు ఇచ్చేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిరాకరించడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు.ఈ అంశంపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు 'ఎక్స్' వేదికగా శశిథరూర్ ఒక విజ్ఞప్తి చేశారు. అధికారుల నిర్ణయాన్ని పక్కనపెట్టి, సదరు చిత్రాలకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇటువంటి చర్యల వల్ల అంతర్జాతీయ స్థాయిలో సృజనాత్మక కళాకారులు, చిత్రనిర్మాతల దృష్టిలో భారత ప్రతిష్ఠ మసకబారుతుందని ఆయన హెచ్చరించారు.తిరువనంతపురంలో సెప్టెంబర్ 25 నుంచి 30 వరకు ఈ ఫెస్టివల్ జరగనుంది. నిర్వాహకులైన కేరళ రాష్ట్ర చలనచిత్ర అకాడమీ మొత్తం 347 చిత్రాలను పరిశీలన కోసం పంపగా, కేంద్రం 31 చిత్రాలకు మినహాయింపును నిలిపివేసింది. వీటిలో రాజకీయ అసమ్మతి, కుల వివక్ష, గాజా సంక్షోభం, ఇరాన్ నిరసనలు వంటి అంశాల నేపథ్యంగా రూపొందించిన చిత్రాలు ఉన్నాయి. తిరస్కరించిన వాటిలో అట్టప్పాడి గిరిజనుల జీవితంపై తీసిన 'గ్లోబ్' అనే మలయాళ చిత్రం కూడా ఉండటం గమనార్హం.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం చలనచిత్ర ఉత్సవాల నిర్వహణ స్వేచ్ఛను హరించడమేనని కేరళ సాంస్కృతిక శాఖ మంత్రి పి.ని. విష్ణునాథ్ విమర్శించారు. మరోవైపు, చలనచిత్ర అకాడమీ ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్రాన్ని అభ్యర్థించింది. ఇప్పటికే జ్యూరీ సభ్యులు, చిత్రనిర్మాతలు ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నారని, స్క్రీనింగ్ ఫీజులు కూడా చెల్లించామని అకాడమీ స్పష్టం చేసింది. ఈ ఆకస్మిక నిర్ణయం వల్ల ఫెస్టివల్ షెడ్యూల్ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ కేవలం సంతానోత్పత్తికే కాదు, మహిళలకు అనేక విధాలుగా పనిచేస్తాయి..



మహిళల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాల్లో హార్మోన్లు అత్యంత కీలకమైనవి. శరీరంలోని వివిధ గ్రంథులు ఉత్పత్తి చేసే ఈ రసాయన దూతలు జీవక్రియలు, మానసిక స్థితి, రుతుక్రమం, గర్భధారణ, ఎముకల బలం, గుండె ఆరోగ్యం వంటి అనేక శారీరక ప్రక్రియలను నియంత్రిస్తాయి. జీవితంలోని వివిధ దశల్లో హార్మోన్ల స్థాయిల్లో వచ్చే మార్పులు మహిళల శారీరక, మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతాయి. మహిళల ఆరోగ్యాన్ని ప్రధానంగా ప్రభావితం చేసే హార్మోన్లు ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, టెస్టోస్టెరాన్. వీటిని చాలామంది కేవలం సంతానోత్పత్తికి సంబంధించిన హార్మోన్లుగా భావించినప్పటికీ, ఇవి శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నియంత్రిస్తాయి.

**ఇతర ముఖ్య అవసరాలకు..**

ఈస్ట్రోజెన్ ప్రధానంగా అండాశయాల్లో ఉత్పత్తి అవుతుంది. ఇది రుతుచక్రాన్ని నియంత్రించడంతోపాటు గర్భధారణకు అవసరమైన శరీర మార్పుల్లో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఎముకల బలం, మెదడు పనితీరు, గుండె ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. యుక్తవయస్సు, గర్భధారణ, మెనోపాజ్ వంటి దశల్లో ఈస్ట్రోజెన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల శారీరక, భావోద్వేగ మార్పులు సహజంగా కనిపిస్తాయి. ప్రొజెస్టెరాన్ హార్మోన్ గర్భధారణకు శరీరాన్ని సిద్ధం చేయడంతోపాటు గర్భాన్ని కొనసాగించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అండోత్సర్గం తర్వాత దీని స్థాయిలు పెరుగుతాయి. రుతుక్రమాన్ని క్రమబద్ధీకరించడంలో, మానసిక స్థితిని ప్రభావితం చేయడంలో ఇది కీలకంగా ఉంటుంది. ఈ హార్మోన్ తక్కువగా ఉంటే నెలసరి సక్రమంగా రాకపోవడం, మూడ్ స్వింగ్స్, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. టెస్టోస్టెరాన్‌ను సాధారణంగా పురుషుల హార్మోన్‌గా భావించినప్పటికీ, మహిళల శరీరంలో కూడా ఇది స్వల్ప మోతాదులో ఉత్పత్తి అవుతుంది. కండరాల బలం, ఎముకల సాంద్రత, లైంగిక ఆసక్తిని కొనసాగించడంలో ఇది సహాయపడుతుంది.


**సక్రమమైన రుతు చక్రానికి..**

మహిళల్లో రుతుచక్రం కూడా హార్మోన్ల సమన్వయంతోనే కొనసాగుతుంది. రుతుచక్రం ప్రారంభ దశలో ఫాలికిల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ (ఖీూఅ) అండాన్ని పరిపక్వం చేస్తుంది. ఈ సమయంలో ఈస్ట్రోజెన్ పెరిగి గర్భాశయ పొరను మందంగా తయారుచేస్తుంది. అండోత్సర్గం సమయంలో ల్యూటినైజింగ్ హార్మోన్ (ఘూఅ) ఒక్కసారిగా పెరగడంతో పరిపక్వమైన అండం విడుదల అవుతుంది. అనంతరం ప్రొజెస్టెరాన్ స్థాయిలు పెరిగి గర్భధారణకు శరీరాన్ని సిద్ధం చేస్తాయి. గర్భం దాల్చకపోతే ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిలు తగ్గిపోవడంతో రుతుస్రావం ప్రారంభమవుతుంది. గర్భధారణ సమయంలో హెచ్‌సీజీ (ష్ట్రజ+), ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ వంటి హార్మోన్లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి గర్భంలోని శిశువు ఎదుగుదలకు తోడ్పడతాయి. అలాగే రిలాక్సిన్ అనే హార్మోన్ ప్రసవానికి శరీరాన్ని సిద్ధం చేయడానికి పెల్విక్ కండరాలు, లిగమెంట్‌లను సడలిస్తుంది. సాధారణంగా 51 నుంచి 52 ఏళ్ల మధ్య మెనోపాజ్ ప్రారంభమవుతుంది. ఈ దశలో అండాశయాలు అండాలను విడుదల చేయడం క్రమంగా ఆపేస్తాయి. ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గిపోవడంతో హాట్ ఫ్లాషెస్, రాత్రిపూట చెమటలు పట్టడం, నిద్రలేమి, యోని పొడిబారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం..**

హార్మోన్ల అసమతుల్యత కారణంగా పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (ృజూూ), ఎండోమెట్రియోసిస్, థైరాయిడ్ వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటి వల్ల నెలసరి అవకతవకలు, బరువు పెరగడం, మానసిక ఒత్తిడి, గర్భధారణలో ఇబ్బందులు వంటి సమస్యలు తలెత్తుతాయి. మహిళల జీవనశైలి కూడా హార్మోన్ల సమతుల్యతపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. క్రమం తప్పని వ్యాయామం, సమతుల ఆహారం, తగిన నిద్ర హార్మోన్లను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి, బి-కాంప్లెక్స్ విటమిన్లు, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు హార్మోన్ల ఉత్పత్తి, నియంత్రణకు అవసరం. అలాగే దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల కార్టిసోల్ హార్మోన్ స్థాయిలు పెరిగి పునరుత్పత్తి హార్మోన్ల సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందువల్ల యోగా, ధ్యానం, మైండ్‌ఫుల్‌నెస్ వంటి పద్ధతులను అలవాటు చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు హార్మోన్ల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారు ఈ చిట్కాలను పాటిస్తే ఎంతో ఉపశమనం పొందవచ్చు



యాసిడ్ రిఫ్లక్స్ ప్రస్తుతం చాలా మందిని ఇబ్బంది పెడుతున్న సాధారణ జీర్ణ సంబంధిత సమస్య. కడుపులోని ఆమ్లం అన్నవాహికలోకి పైకి రావడం వల్ల ఛాతీలో మంట, గొంతు వరకు మంటగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది ప్రాణాపాయం కలిగించే వ్యాధి కాకపోయినా, తరచూ వస్తే రోజువారీ జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. మందులు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని సాధారణ జీవనశైలి మార్పులతో కూడా ఈ సమస్యను చాలావరకు నియంత్రించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారు ఎడమవైపు తిరిగి పడుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇలా పడుకోవడం వల్ల కడుపులోని ఆమ్లం త్వరగా కిందకు వెళ్లేందుకు సహాయపడటమే కాకుండా, అన్నవాహికలో ఆమ్లం ఉండే సమయం కూడా తగ్గుతుంది. దీంతో రాత్రివేళల్లో మంట సమస్య కొంత వరకు తగ్గే అవకాశం ఉంటుంది.

# టాబ్లెట్‌పై గీత ఎందుకు ఉంటుంది? దాని ఉపయోగం మీకు తెలుసా?



జ్వరం, జలుబు, తలనొప్పి వంటి సమస్యలు వచ్చినప్పుడు వైద్యులు మందులు సూచిస్తారు. మీరు ఎప్పుడైనా టాబ్లెట్‌ను గమనిస్తే, దాని మధ్యలో ఒక గీత కనిపిస్తుంటుంది. చాలామంది దాన్ని కేవలం డిజైన్ అనుకుంటారు. కానీ ఆ గీతకు ప్రత్యేకమైన ప్రయోజనం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**టాబ్లెట్‌పై ఉన్న గీతను ఏమంటారు?**

టాబ్లెట్ మధ్యలో ఉండే గీతను 'స్కోర్ లైన్' (ాఒశీతీవ ాఅఅవ) లేదా 'బ్రేక్ లైన్' (దీతీమ్ఱఒ ాఅఅవ) అంటారు. అవసరమైతే మాత్రను సమానంగా రెండు భాగాలుగా విరిచేందుకు ఈ గీతను ఉంచుతారు.

**ఈ గీత ఎందుకు ఉపయోగపడుతుంది?**

కొన్ని సందర్భాల్లో వైద్యులు సగం మాత్ర మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. ఉదాహరణకు, 500 మిల్లీగ్రాముల మాత్రలో 250 మిల్లీగ్రాములు మాత్రమే అవసరమైతే, స్కోర్ లైన్ ఉన్న మాత్రను రెండు సమాన భాగాలుగా విరిచి ఒక భాగాన్ని తీసుకోవచ్చు. దీంతో సరైన మోతాదులో మందు తీసుకునే అవకాశం ఉంటుంది.

**వృద్ధులు, పిల్లలకు కూడా ఉపయోగమే**

పెద్ద మాత్రలను మింగడం వృద్ధులు, పిల్లలకు కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది. అలాంటి సమయంలో స్కోర్ లైన్ ఉన్న మాత్రను చిన్న ముక్కలుగా విరిచి తీసుకోవడం సులభమవుతుంది. అన్ని టాబ్లెట్‌లను రెండు భాగాలుగా విరవకూడదు. స్కోర్ లైన్ లేని మాత్రలు, అలాగే ప్రత్యేక పూత (కోటింగ్) ఉన్న లేదా నెమ్మదిగా పనిచేసే (సస్టెయిన్డ్/ఎక్స్‌టెండెడ్ రిలీజ్) మాత్రలను విరవడం లేదా నలిపేయడం మంచిది కాదు. అలా చేస్తే మందు పనిచేసే విధానం మారిపోయే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

**గుర్తుంచుకోవాల్సిన విషయం**

కొంతమంది మాత్రను మింగలేక తమంతట తామే నలిపి లేదా విరిచి తీసుకుంటారు. అయితే ఇలా చేయడం వల్ల మందు ప్రభావం తగ్గవచ్చు లేదా అనుకోని దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల టాబ్లెట్‌ను పూర్తిగా తీసుకోవాలా, సగం మాత్రగా వేసుకోవాలా అనేది వైద్యుల సూచన మేరకే తీసుకోవాలి.

# కాపర్‌ను తరచూ తీసుకుంటే మెదడు ఆరోగ్యం పదిలం.. అధ్యయనాల్లో వెల్లడి..



మెదడు ఆరోగ్యాన్ని కాపాడడంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శరీరానికి అవసరమైన సూక్ష్మ ఖనిజాల్లో ఒకటైన కాపర్ (రాగి) మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఇప్పటికే తెలిసిన విషయమే. తాజాగా వెలువడిన ఓ ప్రయోగాత్మక అధ్యయనం ప్రకారం, నియంత్రిత మోతాదులో కాపర్‌ను ఉపయోగించడం వల్ల మెదడులో పేరుకుపోయే హానికరమైన ప్రోటీన్లను తగ్గించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఈ పరిశోధన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, దీనిని ప్రస్తుతం చికిత్సగా పరిగణించరాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అల్జీమర్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధుల్లో మెదడులో విషపూరిత ప్రోటీన్లు పేరుకుపోవడం ప్రధాన కారణంగా భావిస్తారు. ఈ ప్రోటీన్లు మెదడు కణాల మధ్య సమాచార మార్పిడిని దెబ్బతీసి జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. తాజా ప్రయోగశాల అధ్యయనంలో నియంత్రిత మోతాదులో కాపర్ ఇవ్వడం వల్ల మెదడు కణాల మధ్య సమాచార ప్రసారం మెరుగుపడటంతోపాటు హానికరమైన ప్రోటీన్ల ప్రభావం తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు

**మెదడు పనితీరుకు కీలకం..**

కాపర్ శరీరానికి చాలా తక్కువ మోతాదులో అవసరమయ్యే సూక్ష్మ ఖనిజం. ఇది మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్ల పనితీరును మెరుగుపరచడం, వివిధ ఎంజైమ్‌ల కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం, ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుంది. అలాగే మెదడు కణాలను రక్షించే న్యూరోప్రొటెక్టివ్ పాత్ర కూడా పోషిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే శరీరంలో కాపర్ మోతాదు సమతుల్యంగా ఉండటం చాలా ముఖ్యం. కాపర్ ఎక్కువైనా, తక్కువైనా మెదడు పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. కాపర్ అసమతుల్యత వల్ల ఆక్సిడేటివ్ ఒత్తిడి పెరిగి మెదడు కణాలు దెబ్బతినడం, న్యూరో ఇన్‌ఫ్లమేషన్ పెరగడం, కణాల్లో శక్తిని ఉత్పత్తి చేసే మైటోకాండ్రియా పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇవన్నీ జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుంది. మెదడులోని ప్రోటీన్లు సాధారణంగా నాడీ వ్యవస్థ పనితీరుకు అవసరమైనవే. కానీ బీటా-అమిలాయిడ్, టావు వంటి కొన్ని ప్రోటీన్లు అసాధారణంగా పేరుకుపోతే అవి విషపూరితంగా మారి మెదడు కణాల మధ్య సమాచార మార్పిడిని అడ్డుకుంటాయి. అల్జీమర్స్ వ్యాధిలో ఈ ప్రోటీన్లు పేరుకుపోవడాన్ని ప్రధాన లక్షణంగా గుర్తించారు. తాజా పరిశోధనలు కాపర్ థెరపీ ద్వారా ఈ ప్రక్రియను కొంతవరకు నియంత్రించే అవకాశాన్ని పరిశీలిస్తున్నాయి.

**జంతువులపై మాత్రమే అధ్యయనాలు..**

అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధారాలు ప్రయోగశాలల్లో జంతువులపై నిర్వహించిన అధ్యయనాలకే పరిమితమయ్యాయి. మానవుల్లో ఇదే ఫలితాలు వస్తాయో లేదో నిర్ధారించడానికి మరిన్ని క్లినికల్ అధ్యయనాలు అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. అందువల్ల కాపర్ థెరపీని ఇప్పుడే అల్జీమర్స్ లేదా ఇతర మెదడు వ్యాధులకు నిర్ధారిత చికిత్సగా భావించలేమని స్పష్టం చేస్తున్నారు. కాపర్ ను ఎక్కువ మోతాదులో తీసుకోవడం కూడా ప్రమాదకరమే. అధిక కాపర్ వల్ల శరీరంలోని ఇతర ఖనిజాల సమతుల్యత దెబ్బతినడంతోపాటు విషపూరిత ప్రభావాలు కలిగే అవకాశం ఉంటుంది. అందువల్ల వైద్యుల సలహా లేకుండా కాపర్ సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సమతుల్య ఆహారం కీలకం..**

మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవడం అత్యంత ముఖ్యం. గింజలు, విత్తనాలు, సంపూర్ణ ధాన్యాలు వంటి కాపర్ కలిగిన సహజ ఆహారాలను మితంగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. స్వయంగా సప్లిమెంట్లు వాడకుండా, అవసరమైతే వైద్యుల సలహాతో మాత్రమే వాటిని ఉపయోగించడం సురక్షితం. అయితే కాపర్ మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడే అవకాశం ఉందని తాజా పరిశోధనలు సూచిస్తున్నప్పటికీ, అల్జీమర్స్ వంటి వ్యాధులను నివారించడంలో లేదా చికిత్స చేయడంలో ఇది ఎంతవరకు ప్రభావవంతమో చెప్పడానికి ఇంకా సమయం పడుతుంది. కాబట్టి ప్రస్తుతానికి సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, వైద్యుల సూచనలు పాటించడమే మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకునే ఉత్తమ మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు.

# డయాబెటిస్ ఉన్నవారు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు ఇవే.. ఇలా చేస్తే ఎంతో మేలు..

మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలంటే కేవలం ఏం తింటున్నామనేదే కాదు, ఎప్పుడు తింటున్నామన్నది కూడా అంతే ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజనం చేసే సమయం రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. శరీరం సహజ జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్) ప్రకారం పనిచేస్తుంది. దానికి అనుగుణంగా భోజన సమయాలను పాటిస్తే భోజనం తర్వాత చక్కెర ఒక్కసారిగా పెరగకుండా ఉండటమే కాకుండా, దీర్ఘకాలికంగా హెచ్‌బీఏ1సీ స్థాయిలు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుంది. మధుమేహం నియంత్రణలో లేకపోతే గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు, నరాలు దెబ్బతినడం, కంటి చూపు దెబ్బతినడం వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే సమతుల ఆహారంతోపాటు సరైన భోజన సమయాలను పాటించడం కూడా చికిత్సలో కీలక భాగంగా పరిగణిస్తారు. పీచుపదార్థాలు అధికంగా ఉండే తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు రక్తంలో చక్కెర నెమ్మదిగా శోషణకు గురయ్యేలా చేస్తాయి. అలాగే గింజలు, నట్స్, అవకాడో వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**రోజూ ఒకే సమయానికి తినాలి..**


రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండాలంటే ప్రతిరోజూ ఒకే సమయానికి భోజనం చేయడం అలవాటు చేసుకోవాలి. భోజనాల మధ్య ఎక్కువ విరామం ఉంటే తీవ్రమైన ఆకలి వేయడంతో ఒకేసారి ఎక్కువగా తినే అవకాశం ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరుగుతుంది. అదే తరచూ తినడం వల్ల కూడా గ్లూకోజ్ స్థాయిలు నిరంతరం ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంటుంది. మధుమేహం ఉన్నవారు రోజుకు మూడు ప్రధాన భోజనాలను నాలుగు నుంచి ఐదు గంటల వ్యవధిలో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# జనవరి12 విడుదలలో దీపుగా కృతిశెట్టి

విక్టరీ వెంకటేశ్(, నందమూరి కళ్యాణ్‌రామ్), దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న తాజాచిత్రం 'జనవరి 12 విడుదల'. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ సినిమాలో వెంకటేశ్ సరసన కీర్తి సురేశ్, కళ్యాణ్‌రామ్‌కు జోడీగా కృతిశెట్టి నటిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకొంటోంది. ఈ చిత్రం నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ ఆసక్తిని పెంచుతోంది.ఇప్పటికే వెంకటేశ్, కళ్యాణ్‌రామ్ ఫస్ట్‌లుక్స్‌ను విడుదల చేసిన మేకర్స్.. తాజాగా హీరోయిన్ కృతిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెను 'దీపు'గా పరిచయం చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో కృతి శెట్టి సంప్రదాయ అవతార్‌లో ఆకట్టుకుంటోంది. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. 'బావ బామ్మర్ది సొజన్యంతో' అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగాయి. సోమవారం కథానాయిక కృతిశెట్టి పుట్టినరోజు సందర్భంగా 'దీపు' పాత్రలో ఆమెను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు.ఇందులో ఆమె సంప్రదాయ వస్త్రధారణలో చిరునవ్వులు చిందిస్తూ ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. తన చలాకీతనంతో దీపు ఆద్యంతం నవ్వుల్ని పంచుతుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 12న విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సమీర్ రెడ్డి, సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాత: సాహు గారపాటి, రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి.



## ఆసియా కప్ లో ఫైనల్ అవకాశం కోల్పోయిన వేదాంత్.




ఆసియా క్రీడల స్విమ్మింగ్ పోటీల్లో భారత ఈతగాళ్లకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. పురుషుల 4ఇ200 మీటర్ల ఫ్రీస్టైల్ రిలే విభాగంలో బరిలోకి దిగిన వేదాంత్ మాధవన్, సజన్ ప్రకాశ్, దక్షన్ శశికుమార్, అనీశ్ సునీల్‌లతో కూడిన భారత టీమ్ ఫైనల్‌కు అర్హత సాధించడంలో తృటిలో విఫలమైంది. 13 జట్లు పాల్గొన్న ఈ హీట్స్‌లో భారత బృందం 7:24.32 సెకన్ల సమయంతో 9వ స్థానంలో నిలిచింది. కేవలం 0.20 సెకన్ల స్వల్ప వ్యవధితో (7:24.10) ఖతార్ జట్టు 8వ స్థానాన్ని దక్కించుకుని ఫైనల్‌కు అర్హత సాధించగా, భారత్ పతక రేసు నుంచి నిష్క్రమించింది. ఈ ఫలితంపై స్పందించిన వేదాంత్, కేవలం 0.2 సెకన్లతో ఫైనల్ అవకాశాన్ని కోల్పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూనే, సెప్టెంబర్ 23న జరగబోయే 200 మీటర్ల ఫ్రీస్టైల్, సెప్టెంబర్ 25న జరగబోయే 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్లలో మెరుగైన ప్రదర్శన చేస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

## ఆ సినిమా చూశాక నా దగ్గరికి రావడానికే భయపడతారు

సీనియర్ నటుడు, విద్యావేత్త మంచు మోహన్ బాబు తన తాజా చిత్రం 'ప్యారడైజ్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రంలో తన పాత్రను చూసిన తర్వాత జనం తన దగ్గరకు రావడానికే భయపడతారని ఆయన చమత్కరించారు. నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.



## అక్టోబర్ ఆఖరున ఏమో ఏమో ఇది



రోషన్ మేక(), ప్రీతి ముకుందన్( జంటగా నటిస్తున్న చిత్రం 'ఏమో ఏమో ఇది'. 'హిట్' ఫ్రాంచైజీతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్న రచయిత, దర్శకుడు శైలేశ్ కొలను() తొలిసారి ఓ ఆహ్లాదకరమైన ప్రేమకథతో వస్తుండటం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తనదైన థ్రిల్లర్ కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆయన, తాజాచిత్రంతో పూర్తిగా భిన్నమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నారు. ఈ మూవీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈ చిత్రాన్ని 2026 అక్టోబర్ 30న థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ సినిమాకు సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్; డీవోపీ: వంశీ పచ్చిపులుసు.

# సర్కారు బాయి.. కల్పన టీచర్!



శ్రీరామ్ నిమ్మల, వర్షిక) హీరో హీరోయన్లుగా నటిస్తున్న సినిమా 'సర్కారు బాయి('. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు లారా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. డెక్కన్ ఫిలింస్ సమర్పణలో తుమ్మల ప్రఫుల్ రామ్‌రెడ్డి నిర్మిస్తున్నారు. బాహుబలి ప్రభాకర్, వివరెడ్డి, నాగ మహేశ్, చలాకీ చంటి, నుపూర్ ముఖర్జీ, జ్యోతి, దేవరాజ్ పాలమూరు, మాధవి, కవిత ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకుంది.మరోవైపు ఎడిటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందీ చిత్రం. హీరోయిన్ వర్షిక పుట్టినరోజు సందర్భంగా మూవీ టీమ్ సోమవారం ఆమె బర్త్‌డే పోస్టర్‌ను రిలీ జ్ చేసింది. సినిమాలో కల్పన టీచర్ పాత్ర లో నటిస్తున్న వర్షిక తాజా పోస్టర్‌లో చీర కట్టులో సంప్రదాయ లుక్‌లో ఆకట్టుకుంటోంది. ఈ చిత్రానికి డీవోపీ: అమర్ జీ; సంగీ తం: శివ కే; ఎడిటర్: బీఎన్‌రెడ్డి.

## అంతా తగలపడిపోతది..

# ది జడల్‌గాని వాదా!

నేచురల్ స్టార్ నాని(పాన్ ఇండియా పీరియడ్ యాక్షఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్('. శ్రీకాంత్ ఓదెల( దర్శకత్వంలో, ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ హైదరాబాద్‌లో సోమవారం ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్నిర్వహించారు. ఈ వేడుకలో కథానాయకుడు నాని మాట్లాడుతూ.. "సినిమా ఒక సెలబ్రేషన్‌లాగా ఉండబోతుంది. థియేటర్లు ఊగిపోతాయి. సెలబ్రేషన్ చూడ్డానికి నేను ఎదురుచూస్తున్నా. మనం ఎదుగుతుంటే మన చుట్టూ పాజిటివిటీతోపాటు నెగెటివిటీ కూడా పెరుగుతుందినెగెటివ్‌ను కాకుండా పాజిటివ్‌ను పట్టుకొని మనం ముందుకువెళ్లాలి. మనం గెలవాలని కోరుకున్న వాళ్లు పెరిగినట్టే, మనం ఓడిపోతే చూద్దామనుకునేవాళ్లు కూడా పెరుగుతారు. నేను గెలుస్తానని నమ్మే వాళ్లను గెలిపించడానికి నేను కష్టపడుతూనే ఉంటా. మీరు (అభిమానులు) నాకు 100 ఏళ్లకు సరిపడా ప్రేమను ఇచ్చారు.. మనల్ని ఎవరూ ఆపలేరు. నా నమ్మకం మీద మీ అందరికీ చాలా నమ్మకం ఉందని నాకు తెలుసు. ఆ నమ్మకంతో చెప్తున్నా.. 23 రాత్రి నుంచి థియేటర్లో సెలబ్రేషన్స్ ప్రారంభమ పుతున్నాయి.సినిమా మొదలైనప్పుడే జడలకూ ప్రేక్షకులకు ఒక లాక్ పడుతుంది. అప్పుడు అంటుకునేది వైల్ ఫైర్. శ్రీకాంత్ మాటల్లో చెప్పాలంటే తగలబడిపోతుంది.



PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.